10 పేజీలు అణా: ప్రారంభం 1930 R. No. M. 3152.

# జమీన్ రైతు

"Zamin Ryot" Nellore.
*(A National Kisan Weekly)*

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 12 | శుక్రవారము : నెల్లూరు : 17–10–41 | సంచిక 42

## రష్యా సంకుల సమరం

### మాస్కో పడిపోయినా లెనిన్‌గ్రాడ్ ఉన్నంతవరకు ఉపద్రవం లేదు

(మాప్రత్యేక అంతర్జాతీయ విలేఖరి)

**రష్యా - జర్మనీయుద్ధం**

రష్యా-జర్మనీయుద్ధం నానాటికీ తీవ్రంగా పరిణమిస్తోంది. జర్మన్ సైన్యాలు నేరుగా మాస్కో నగరాన్ని ఆక్రమించుకోవడానికి కాయశక్తులా ప్రయత్నించినవి. మాస్కో నగరానికి అవతిదూరంలో (140 మైళ్లు) ఉండే వియాస్మా పట్టణంనుంచి మాస్కోకు అపాయం గలిగించినవి. దక్షిణంగా ఓరెల్ నగరాన్ని స్వాధీనంచేసుకొనినవి. అంతేకాదు. మాస్కోకున్నూ ఓరెల్ నకున్నూ మధ్యఉండే టులా అనే నగరాన్ని స్వాధీన పరచుకొన్నట్టు జర్మన్‌లంటున్నారు. మాస్కో శత్రువాస్తగతం అయ్యే పరిస్థితులలోకూడ రష్యన్లకు అంతగా ప్రమాదంకలుగదు. ఈవిధంగా నేరుగా మాస్కోపట్టణాన్ని వశపరచుకోవలెనని గత జూలై నెలలో ప్రయత్నించారు. నెపోలియన్ చక్రవర్తి అవలంబించిన మార్గాన్నే జర్మన్‌లుకూడా అనుసరించారు. కాని అప్పుడు రష్యన్ల సంరక్షణ సైన్యాలు అత్యద్భుత పరాక్రమాన్ని చూపడంచేత జర్మనీ ఉద్ధతి అణగవలసివచ్చింది. ఇప్పుడుగూడా కేంద్రరంగంలోని రష్యన్ సైన్యాధిపతి టిమోషెంకో యే ఎత్తు వేసిఉన్నాడో ఇంకా తెలియదు. కాని రష్యన్లు మాస్కోనగరం పోగొట్టుకొన్నా లెనిన్‌గ్రాడ్ పట్టణం తత్పరిసరాలూ చేతిలోనున్నంత వరకూ ఏమాత్రం అవస్థాపడరు.

**లెనిన్‌గ్రాడ్‌రంగం**

లెనిన్‌గ్రాడ్ నీవానదిఒడ్డులో ఉంది. ఇది ద్వీపములపైనఉంది మన శాంతేనగిరం ఏవిధంగా ద్వీపంపైన ఏర్పడిఉందో అలాగేఉన్నది లెనిన్‌గ్రాడ్, దీనిని ఉత్తరఫ్రెనిస్ అని పిలుస్తారు. దీనికి కొంత దూరంలోనే క్రోన్‌స్టాట్ అనే ప్రదేశం ఫిన్లాండు అఖాతంలో ఏర్పడిఉంది. ఇది దుర్భేద్యమైనకోటను కలిగిఉంది. దీన్ని మూలప్రదేశంగా చేసుకొని ఇక్కడనుంచి రష్యన్ల బాల్టిక్ నావికాదళం లెనిన్‌గ్రాడ్ పరిసరాలను కాపాడుతూఉంది. లెనిన్‌గ్రాడ్‌కూ ఇక్కడికీ పెద్దనావలు పోవడానికి అనువైన కాలువ ఒకటి ఏర్పరచిఉన్నారు. 7 మైళ్ల నిడివి అర మైలు వెడల్పు కలిగి దుట్టు ఆకారంలో ఏర్పడిఉండే కొట్లిన్ ద్వీపంపైన క్రోన్‌స్టాట్ కోట ఉంది. శత్రువులను పుటముపెట్టడానికి తగ్గట్టు ఇక్కడ మారణయంత్ర సామగ్రి, సైన్యాలకు తగిన భోజన సామగ్రి అంతాగూడా ఒకసంవత్సరానికి కావలసినంత చేర్చిపెట్టిఉన్నారు. అంతేకాకుండా 50 వేలసైనికస్థావాలూ, బాంబులు మొదలగు వానిని తయారుచేసే ఫ్యాక్టరీకూడా భూగృహాలలో ఉన్నవి. జర్మన్‌లు క్రోన్‌స్టాట్‌పైన ప్రతిరోజూ భయంకర విమానదాడులను జరిగించినా చుట్టూ సముద్రంలో మందుగనులను ఏర్పరచినా రష్యన్‌లు వాటిని తీసివేసి తమ నావలను నిరాఘాటంగా కాపాడుకొంటూ ఉన్నారు. లెనిన్‌గ్రాడ్ యుద్ధరంగం ఇందువల్ల రష్యన్లకు అనుకూలంగా ఉంటూఉంది. ఈక్రోన్‌స్టాట్ పోతేనే రష్యన్లు తీవ్రఓటమిని పొందినట్టు అవుతుంది.

**దక్షిణరంగం**

యుక్రైన్‌లోని ప్రముఖప్రదేశాలను వశపరచుకొన్నా వాటిని పరిపాలనక్రిందకి తీసుకోరావడానికి జర్మన్‌లు ఎంత మాత్రమూ ప్రయత్నించడంలేదు. వాళ్లు రష్యన్ సైన్యాలనంతటినీ హతమార్చి రష్యాను నిరాధారంగా చేసివేస్తామని ప్రయత్నంచేస్తున్నారు. కాబట్టి గొరిల్లా యుద్ధాలకూ ఆకస్మిక రష్యన్ సైనికుల ఒత్తిడికీ జర్మన్‌లు గురిఅవుతున్నారు. ఆ భీసన చిత్తూర్ ఒడెస్సా ఇప్పటికీ శత్రువులకు కంటకంగా ఉంటూనేఉంది. క్రిమియాపైని యుద్ధం ఆగిఉంది. జర్మన్‌లు అజోవ్ సముద్రంలోని రష్యన్ తీరపు పట్టణాల్ని పట్టుకొన్నామని చెప్పుతున్నారు. రోస్టావ్ పట్టణాన్ని కూడా లోంగతీసుకొన్నారట.

**రోస్టావ్**

రోస్టావ్ పట్టణం డాన్‌నదిపై అజోవ్ సముద్రంలోని దాని ముఖద్వారంనుంచి 27 మైళ్ల దూరంలో కుడిగట్టుపైఉంది. దీనిని జర్మన్‌లు వశపరచుకొన్నా లేకపోయినా ఇది చాలా ముఖ్యప్రదేశం. మంచి సైనికలక్ష్యం అని ఎన్న వలసిఉంది. ఉత్తర కకేసియాయొక్క ముఖ్య పట్టణంఇది. దీనికి నావయాన సౌకర్యంపూర్తిగా ఏర్పడిఉంది. అంతేగాదు 3 పెద్ద ఇనుపదారులు కలిసేప్రదేశం. జర్మన్‌లు దీన్ని వశపరచుకొన్నట్లయితే డొనెట్స్‌నది ప్రాంతం పూర్తిగా తోకూడ కాకసస్‌లోనినా నెగనులుకూడా చేరడానికి అవకాశం ఏర్పడుతుంది. తొల్లి గత మహాయుద్ధంలో పనిచేసిన రాజకీయ ప్రముఖుడు లాయిడ్ జార్జి తన "ప్రాతివిజయపు మననములు" (Memoies) అనే ప్రమరణలో డొనెట్జ్ ప్రాంతంనుండి కాకసస్ మూలకంగా కాస్పియన్ సముద్రపు విశాల నూనెగనులకు త్రోవ గనక జర్మన్‌లు తీసుకొన్నట్లయితే మనం వాళ్లని సమ్మవులురాకుండా అరికట్టడానికి చేసే మన సర్వశేదు ప్రయత్నం నిరుపయోగమై పోతుంది. అని వ్రాసుకొన్నాడు. ఈ విషయాన్ని గమనించవలసి ఉంది రష్యాకు సహాయం చేస్తూఉంటే ఇంగ్లాండున్నూ అమెరికాయున్నూ.

**జర్మను ఎత్తు:**

రోస్టావు ప్రాంతాలు వశమైనతరువాత దక్షి

[మిగతా ఆఖరుపేజీలో]

## అమెరికానుండి

## ఆశీస్సులు

## "జమీన్ రయితు"

[ఇచట అమెరికాలో నన్ను ఆవరించియున్న పరదేశ నాగరికతలోనికి స్వదేశసందేశంతో అప్పుడప్పుడు వచ్చేది వక్క 'జమీన్‌రయి'తేను. ప్రథమ పర్యాయం యీ పత్రికను హఠాత్తుగ చూచాక, స్మృతి బాష్పచకితానందుడనయి వ్రాసినపద్యములు]

తే॥ అపరిచిత నూతనజనుల్ నడిపడిపోయి
ఇతరదేశానగల నాకు ఇంటినుండి
మిత్రమటువచ్చితివిగా "జమీన్‌రయితు"
పత్రికారత్నమా! నేడు పర్వదినము.

క॥ బధిరుండు హఠాత్తుగ, దా
మధురంబగు శబ్దములను మరలన్‌విన, న
త్యధికానందమ్ముగనే
విధి, నందితిమోదము విరివి "జమీన్‌రయితా!"

ఉ॥ ఇచ్చట నూరునూరులమయిళ్ల సుదూరపుసూత్నభూమికిన్
వచ్చితివీవు సింహపురివార్తలతో; తుహినమ్ముద్రావగా
విచ్చిన కల్వపూవటుల విప్పుడునాత్రముమీర; నంత నీ
ముచ్చటిరూపముంగనగ ముద్దగునాకు,'జమీను'పత్రికా!

క॥ రామానాయుండు గడుం
బ్రేమంబోషించు సుతగ, ప్రియురాలిగ ఈ
భూమింగలాంధ్రులంతా
కామింతురునిన్ను మిగులగ, "జమీన్‌రయితా!"

తే॥ ఆంధ్రలక్ష్మీవిరహతాప మనుభవించు
నట్టి, నాయంతరంగమ్మునకు, రహస్య
వార్తలందియ్యగా నీవు వచ్చితివి, "జ
మీన్‌రయితు" పత్రికా! నే డమిత సుదినము.

న్యూయార్కు—
7—8—41.

—పట్టాభి.

## జమీన్ రైతు పత్రికాధిపతిపై కేసు

జమీన్ రైతు పత్రికాధిపతి నెల్లూరు వెంకట్రామానాయుడు మీద గూడూరు జాయింట్ మేజిస్ట్రేటు కోర్టులో, గూడూరు పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు వై. లక్ష్మీనారాయణరెడ్డి గారు పెట్టిన పరువునష్టపు కేసు విచారణకు 16-10-41 తేది వాయిదా వేయబడియుండెను. కాని ఫిర్యాది కలక్టరు ప్రాంతం పోయియున్నాడనీ, కావున మరొక వాయిదా యివ్వమని ఫిర్యాది వకీలు పిటిషన్ పెట్టగా కోర్టువారు ముద్దాయికి, ముద్దాయి వకీలుకు రు 4-0-0 లు ఖర్చులు ఇప్పించి తిరుగా తే 5-11-41 దికి గూడూరు ముకాముకు వాయిదా వేసిరి. ఫిర్యాది పాతులు శ్రీ మాలెకొండారెడ్డి, కేశాల దశరధరామరెడ్డి గారలు కూడ వచ్చియుండిరి. —మావిశేఖరి.

## చీకవోలు.

చీకవోలు వాస్తవ్యులు మా రైతు పక్షకారయిన బోయిళ్ల పెంచల్ నర్సారెడ్డిగారి తండ్రిగారైన బోయిళ్ల నర్సారెడ్డిగారు 9-10-41 తేది ఉదః 11 గం॥కు చీకవోలులో మరణించిరి.

వీరు కుమారునికి దేశసేవకు అవకాశం యివ్వడమే గాక, తానుకూడా అవసరమొచ్చినపుడు ప్రజాభ్యుదయకార్యాలకు భుజాన్నిచ్చినవాడే. వెంకటగిరివారికి, ఆ రైతులకు కలిగిన పోరాటములో మోపూరు గ్రామ వాసులకు ఈ నర్సారెడ్డి గారు చేసిన సహాయం మరువరానిది. భగవంతుడు వీరియాత్మకు శాంతిని ప్రసాదించుగాక.

—పౌరుడు.

## మోసపు పెండ్లి

ముత్తరాజు యువతిని, పాలఘాటు బ్రాహ్మణబాలికయని చెప్పి డబ్బుతెట్టుకొని పెండ్లిజేయుట

వెంకటగిరి ఎస్టేటు యిలాకా పైడిపాడు వాస్తవ్యుడు అయ్యతెన్న శోబనయ్య యను వ్యక్తి, ఆ గ్రామ కాపురస్తురాలు, ముత్తరాజా కులం బొగ్గ వెంకమ్మ కుమార్తె కోటమ్మ యను యువతిని పాలఘాటు బ్రాహ్మణయువతి శ్రీ వి. రుక్మిణమ్మ అని మారుపేరు చెప్పి మోసంజేసి దర్శి డివిజన్ జమ్మలమడక శివార్లు వుడు స్వర్ణా సుబ్బరామయ్యగారికిచ్చి వివాహము జరిపెను. తరువాత ఆమె మేనమామ వచ్చి అందులేకుండా ఆమెను తీసుకు వెళ్లినాడు. తర్వాత విచారించగా ఆమె పుట్టుపూర్వోత్తరాలు తెలిసినవి. ఆమెకిది వరకే వివాహమై, భర్తను వదలిన పతివ్రతని కూడా తెలిసింది. ఈ వ్యాపారం జరిపిన శోబనయ్య రు 400 లు తెట్టుకున్నాడు.

పెండ్లిపిచ్చితో ప్రజలు యిలాంటి మోసాలకు గురికాకుందురుగాక. అధికార్లు ఇట్టి దుండగీండ్ర పై చర్యలు తీసుకోవడం అవసరం.

—మంకిరి వారిచరెడ్డి

## శ్రీ రాజా ఇనుగంటి వెంట్రాయినింగారి నిర్యాణము

వెంకటగిరి, లేటు మహారాజా శ్రీ రాజగోపాలకృష్ణ యాచేంద్రులవారి సోదరి భర్తగారున్నూ, కందుకూరు తాలూకాలో ఆకాశవిమానంమీదనుండి పడిచనిపోయిన వి. వి. కృష్ణరావుగారి తండ్రిగారున్నూ ఆయిన శ్రీ రాజా ఇనుగంటి వెంకట్రాయినింగారు (రామయ్యగారు) 4 5, రోజుల క్రిందట మద్రాసులో చనిపోయిరి

## ఉదయగిరిలో ఓబయ్యమరణం

మంచివాడు సేవాతత్పరుడైన కాంగ్రెసువాదిని పేర్గాంచినవాడు, కల్లకొండ ఓబయ్య పక్షవాతంతో బాధపడుతూ నెల 29 తేది మరణించాడని తెలుప విచారించుచున్నాను.

—మిత్రుడు.

*

## ఇదేనా పెద్దమనిషితనం?

నెల 24 తేది ఆత్మకూరు తాలూకా ముస్తాపురంలో ఆరాత్రి పడుకొనుండే ఎవరో పోకిరి పిల్లకాయలు రు 6 లు చేసే వాకిండును అపహరించారండి!

ఇదేనా పెద్దమనిషితనం?

పుట్టా అబ్బిశెట్టి,
వాగనం రాజపాళెం.






## నెల్లూరు డి॥ము॥ కోర్టులో

O S. 338 of 41

చిన్నం వెంకయ్యగారు — వాది

Vs

కన్న రామయ్యశెట్టి
సాకిన: మాదరపాక
సత్యవేడు తాలూకా } ప్రతివాది

ఈ నెంబరువాదికి ప్రతివాది వ్రాసిచ్చిన అనుమానం ప్రకారం ... పాయిదాలకు ... దావాచేసినందున్ను ప్రతివాదికి దావానోటీసు కెందుకోవలు పోయినను ... దావానోటీసు నిమిత్తం తే 3-11-41 దికి వాయిదా వేసియున్నారు. అందువిషయంలో ప్రతివాదికి ఆక్షేపణయున్నయెడల సదరు వాయిదాలోగా హైకోర్టును హాజరై తెలుపుకోవలయును. లేనియెడల ప్రతివాది పక్షకమున విచారించి దావాదీక్రీ యివ్వబడునని యుండునల్ల తెలుపడమైనది.

నెల్లూరు 16-10-41 } కె. యం. కృష్ణమూర్తి, వాది అడ్వొకేటు.


## రత్న పురుష లేహ్యం

ఏకారణంచేత వచ్చిన శుక్లనష్టమైనను తగ్గించి బలము నిచ్చుటకు మా లేహ్యం ప్రసిద్ధి పొందినది. నెలరోజులకు వచ్చు డబ్బీ పోస్టు ఖర్చు సహా రు 2-8-0.

## వసంత కుసుమాకరం

అతిమూత్రవ్యాధులు, మేహములు, స్త్రీ కుసుమవ్యాధులు పోగొట్టును. తు. రు 16 లు.

శ్రీ పట్టాభిరామ వైద్యశాల,
రాయవరము (తూ. గో.)






# నవంబరు నెలలో విడుదల

●

ప్రియమాదమా! రణధీరుని బొందిలో
ప్రాణాలుండగా మణిమంతునను
ప్రియమాదమా! మాధవసింహునిజీవితము
లేపటితో...... (రణధీర్)

●

డిస్ట్రిబ్యూటర్సు:

ఫేమస్ ఫిలిం సర్క్యూట్, నెల్లూరు

★

దత్త మండలాలకు:

శ్రీ సత్యనారాయణ ఫిలిం సర్క్యూట్,
పేట, కర్నూలు

# వాణీ పిక్చర్సు

మైలాపూరు :: మద్రాసు

## కలువాయి హిందూ, మహమ్మదీయ గలాటా

### ఇద్దరుచచ్చారు, 4 గురు దెబ్బలతో ఆసుపత్రిలో నున్నారు

ఈనెల 8 తేది పగలు 1 గంటకు కలువాయిలో ఒక మహమ్మదీయుడు, ఒక హిందువు పాలె తనిని దూషించినాడన్న కారణంతో కేక ఒకసారి హిందువు ప్రెగడ సుబ్బయ్య అనువానిని, మహమ్మదీయులు బరిశెలతో పొడిచినట్లున్నూ, ఒక మహమ్మదీయుని హిందువులు కర్రలతో కొట్టినట్లున్నూ, ఈఇద్దరు మరణించినారనియు, మరి నలుగురికి గాయములు తగిలి నెల్లూరు ఆసుపత్రిలో నున్నారనియు, వారిలో ఒకరు మహమ్మదీయుడు, ముగ్గురు హిందువులనియు తెలియుచున్నది. —మావిలేకరి.


# టెండరు నోటీసు.

## ముత్తుకూరు క్రయ విక్రయసంఘం.

ఈసంఘము తెగిపైన నిడిగుంటపాలెంలో కట్టబోవు ధాన్యపు గిడ్డంగులకు టెండర్లను 21—10—41 తేదిన మధ్యాహ్నం 1 గంటలోపుగ టెండర్లు యీసంఘ ప్రెసిడెంటు గారివద్ద దాఖలు చేయవలెను. ఎస్టిమేట్లు ప్లానులు, రేట్లు ఈఆఫీసులో పగలు 11 ఘంటలు మొదలు 5 ఘంటల లోపల చూడవచ్చును. టెండరు - దరఖాస్తుతో డిపాజిటు గా రు 100/- లు యీ సంఘం ప్రెసిడెంటు గారివద్ద చెల్లించి రసీదుతోటి టెండర్సు దాఖలు చేసికొనవలెను. ఖాయపడిన టెండరుతప్ప మిగత టెండరుదార్లకు డిపాజిటు సైతం ఆ దినమే వాపసు చేయబడును. ఏ కారణం తెలుపకనే టెండరుదార్లను యీసంఘము డైరక్టర్లు త్రోసివేయుటకు అధికారము కలదు. టెండర్లు తే 21—10—41 ది మధ్యాహ్నం 5 ఘంటలలోపుగా తీర్మానించబడును.

14—10—41.

డి. వి. రాఘవరెడ్డి,
ప్రెసిడెంటు.

## పక్షవాతమునకు-

ఎంతకాలంనుంచి ఉన్నా సరే!
ఎంత తీవ్రంగా ఉండినా సరే!
కాళ్లుచేతులు క్షీణించిపోయినా సరే!
ఈమందు వాడిన అమోఘంగా పని చేయును. పక్షవాత రోగులు వెంటనే యీమందును ఉపయోగించి ఈక్రూర వ్యాధినుండి విముక్తులుగండి.

వారం మందు 5—0—0

డాక్టరు బొమ్మా కేశవులు,
(పక్షవాత స్పెషలిష్టు) సంతపేట - నెల్లూరు.

## డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి

శాస్త్రి బెజవాడ (లేక) రాజమండ్రి

వారి యీక్రింది మందులు యీక్రింది వ్యాధులకు అమోఘముగ పనిచేయును.

ఆరోగ్యసుధ

సమస్త సెగ సవాయివ్యాధులకు 60 మా. 4-0-0

స్త్రీసుధ

స్త్రీల సమస్త గర్భకోశవ్యాధులకు ,, 3-0-0

ఆనందసుధ

బలహీనత, సమస్త వ్యాధులకు 8 ఔ॥ 2-8-0

ప్రదరామృతము

స్త్రీల శ్వేతరక్త ప్రదరములకు 60 మా॥ 4-0-0

ప్రమేహ సుధ

సమస్త శుక్రనష్టములకు 60 మా॥ 4-0-0

రత్నసుధ

చర్మవ్యాధులకు, గర్భవ్యాధులకు 60 మా॥ 4-0-0

దివ్యసుధ

గర్భిణీస్త్రీల సమస్తవ్యాధులకు 60 మా॥ 4-0-0

సర్వసుధ

సుష్టిమైథునము, నరములబలహీనతకు ,, 10-0-0

ఇంకను శాస్త్రీయమగు సమస్తాయుర్వేదౌషధములను, అత్యుపయోగకరములగు వైద్యగ్రంథములను దొరకగలవు. కేటలాగు ఉచితం.

# నవంబరులో విడుదల




మ్యూజిక్
రామచంద్రరావు

సంయుక్త దర్శకత్వం
ఇ. యస్. ఎన్. మూర్తి

| Sole Distributors: | For Mysore State: | For Nizams Dominions: |
|---|---|---|
| **Famous Talkies,** NELLORE. | **Swarna Fims,** NELLORE. | **Deccan Films Distributors:** HYDERABAD, (Deccan) |

కాకర్ల కామాక్షయ్యగారి

## పక్షవాత నివారిణీ షాప్.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, వణుకు, తిమ్మిరి మొ॥ వ్యాధులలో గ్యారంటీగ కుదుర్చును. కా॥ కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల కొనుగోలు మాత్రమే వాడుము. యింతకుమించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధముల సెట్టు రూ. 6-0-0

కాకర్ల వెంకటప్పయ్య.
నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు.
183 కాకర్లవారిపేట, నెల్లూరు.

సమ్మకమయిన నగలవర్తకులు

## గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి అర్డరిచ్చినయెడల వెంటనే చేసి యివ్వబడును.

## కుష్ఠు బొల్లి : వగైరా

కుష్ఠు, బొల్లి మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటు చికిత్స: కేటలాగు ఉచితం. బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు జి. వి. రెడ్డి, గోపాలపురం తా॥ నె॥ జిల్లా.

